ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
హనుమకొండ
HANUMAKONDA
బుధవారం 1 మే 2024
1

రేగొండలో జరిగిన కాంగ్రెస్ జన జాతర సభకు హాజరైన ప్రజలు, అభివాదం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



ప్రజాస్వామ్యం బతకాలంటే..
కాంగ్రెస్ గెలవాల్సిందే..

బీజేపీ వస్తే రాజ్యాంగ హక్కులు మాయం

- గుజరాత్ పెత్తనానికి, తెలంగాణ పౌరుషానికి మధ్య ఎన్నికలు
- కేసీఆర్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్, బీజేపీల పొత్తు స్పష్టమైంది..
- కారు కరాబైంది.. ఇక తూకానికి పంపాల్సిందే..
- రేగొండ జనజాతర సభలో సీఎం రేవంత్‌రెడ్డి

3


అభివాదం చేస్తున్న సీఎం, అభ్యర్థి కడియం కావ్య



నేడు మానుకోటకు
కేసీఆర్

- ఇందిరాగాంధీ సెంటర్‌లో మాజీ సీఎం రోడ్‌షో

3

'పది'లో బాలికలే
టాప్

- హనుమకొండ జిల్లాలో 95.99 శాతం ఉత్తీర్ణత
- వరంగల్ జిల్లాలో 92.2 శాతం

వివరాలు : 2లో..

ఆయారే మేడే



నేడు ప్రపంచ కార్మిక దినోత్సవం

- కాలం మారుతున్నా.. మారని అడ్డా కూలీల బతుకులు
- వసతుల కల్పనలో ప్రభుత్వాల నిర్లక్ష్యం



శంభునిపేట అడ్డా వద్ద కార్మికులు

ఖిలా వరంగల్ / వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 30: కార్మికుల శ్రమైన జీవనానికి గుర్తింపుగా.. కార్మికుల పోరాట ఐక్యతకు ప్రతీకగా నిర్వాహించుకునే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకునేందుకు కార్మికులు సిద్ధమయ్యారు. వాడవాడలా ఎర్ర జెండా ఎగురవేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఎనిమిది గంటల పనిదినాన్ని అమలు పర్చాలని అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన పోరాట ఫలితానికి గుర్తుగా మేడేను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే కాలం మారుతున్నా.. సాంకేతిక అభివృద్ధి చెందుతున్నా కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదు. పొద్దంతా రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేసే కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉదయమే సద్దిమూట చేత బట్టుకుని అడ్డాల వద్దకు చేరుకుని పనుల కోసం పడిగాపులు కాస్తున్నారు. భవన నిర్మాణ, వ్యవసాయ కూలీలు, సిమెంట్, ఐరన్ వర్కర్స్, సామిల్లు వర్కర్స్, ఇటుక బట్టీల కార్మికులతోపాటు అసంఘటిత రంగ కార్మికులకు కష్టాలు, కన్నీళ్లే మిగులుతున్నాయి. రోజంతా కష్టపడితే తాపీమేస్త్రీకి రోజుకు రూ.వెయ్యి, పార కూలీకి రూ.800 ఆడకూలి రూ.600, వ్యవసాయ కూలీలకు రూ.600, ఆడకూలీకి రూ.400 మాత్రమే ఇస్తున్నారు. ఇక దూరప్రాంతాలకు వెళ్లి పనిచేసి ఇంటికి వచ్చేసరికి దారి ఖర్చులు, తిండి, ఇతర ఖర్చులు పోను చివరికి ఒక్కో కూలీకి మిగిలేదని అంతంత మాత్రమే. ఎన్నికల వేళ ఎన్నో హామీలు ఇస్తున్న పార్టీలు అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కార్మికులకు మౌలిక వసతులను కల్పించాలి

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భవన నిర్మాణ, వ్యవసాయ, రైతు కూలీలు, అసంఘటిత రంగ కార్మికులకు ఆయా ప్రభుత్వ శాఖలతోపాటు లేబర్ వెల్ఫేర్ బోర్డు ఇన్సూరెన్స్ సంస్థ వేసవిలో నీడ, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులు కల్పించాలి. భవననిర్మాణ, వ్యవసాయ, రైతుకూలీలతోపాటు వరంగల్ నగరంలోని అసంఘటిత రంగ కార్మికులకు లేబర్ వెల్ఫేర్ బోర్డు ఇన్సూరెన్స్(లేబర్‌కార్డు) పొందిన వారికి విధినిర్వహణలో ప్రమాదాలు, అంగవైకల్యం, సాధారణ మృతి జరిగిన సమయంలో కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి.

బాధితులకు నష్టపరిహారాన్ని పెంచాలి

గన్నారపు రమేష్, భవననిర్మాణ కార్మికరంగ సంస్థ, ఏఐటీయూసీ, రాష్ట్ర అధ్యక్షుడు

భవన నిర్మాణరంగంతో పాటు వ్యవసాయ, రైతు కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు మృతి, సాధారణ మృతి, అంగ వైకల్యం తదితర ప్రమాదాలు జరిగితే ఇచ్చే నష్ట పరిహారం పెంచాలి. రూ.10లక్షలు సాధారణ మృతికి, అంగవైకల్యానికి రూ.5లక్షలు, కార్మికుడి వివాహానికి రూ. లక్ష, డెలివరికి రూ.50వేలు, బ్యాంక్ సబ్సిడీకి కార్మికుడికి పనిముట్లతోపాటు టూ వీలర్ ఇవ్వాలి.

పదిలో ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు 124 మంది 10/10 జీపీఏ సాధించి మరోమారు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారని ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి తెలిపారు. మంగళవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి ఎస్ఆర్ విద్యాసంస్థల పేరుప్రఖ్యాతలు చాటారన్నారు. ఇంతటి విజయానికి క్రమశిక్షణతో కూడిన విద్య పటిష్టమైన పాఠ్య ప్రణాళిక, అంకితభావం కలిగిన ఉపాధ్యాయ బృందంతో సాధ్యమైందన్నారు. విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ వాటిని ఆచరణలో పెట్టి ఒత్తిడి లేని వాతావరణంలో పోటీ పరీక్షలను ఎదుర్కొనే విధంగా ఎస్ఆర్ విద్యార్థులకు ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్‌లో ఎక్కువ శ్రద్ధ తీసుకుంటున్నామని వరదారెడ్డి తెలిపారు. విద్యార్థులను అన్నిరకాల పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి బృహత్తరమైన పద్ధతిలో ప్రైమ్ స్కూల్స్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామన్నారు. ఇంతటి అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను, ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షైన్ విద్యార్థుల జయకేతనం



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తదితరులు

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో షైన్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినటట్లు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో షైన్ విద్యార్థులు 10/10 జీపీఏ పాయింట్లు సాధించడంలో షైన్ కళాశాల ఎప్పుడు అగ్రస్థానంలో నిలుస్తుందని మరోసారి నిరూపించబడిందన్నారు. జిల్లాలోనే అత్యధికంగా 40 మంది 10 జీపీఏ సాధించగా, 56 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 50 మంది విద్యార్థులు 9.7 జీపీఏ, 56 మంది విద్యార్థులు 9.5 జీపీఏ, 43 మంది 9.3 జీపీఏ, 55 మంది 9.2 జీపీఏ సాధించి అగ్రస్థానంలో నిలిచిందన్నారు. సబ్జెక్టుల వారిగా మ్యాథ్స్‌లో 265 మంది విద్యార్థులు, సైన్స్‌లో 248, సోషల్ స్టడీస్ 213, తెలుగు 222, హిందీలో 166, ఇంగ్లీష్‌లో 125 మంది విద్యార్థులు 10 గ్రేడ్ పాయింట్లు సాధించినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మూగల కుమార్‌యాదవ్ పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు పి.రాజేంద్రకుమార్, మూగల రమ, ఐఐటీ కో ఆర్డినేటర్ మూగల రమేశ్, జే.శ్రీనివాస్, జి.రాజ్‌కుమార్, బి.సంపత్, పి.విశాల్, కవితారాణి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

తేజస్వి విజయదుందుభి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాల్లో తేజస్వి పాఠశాల విద్యార్థులు విజయ పరంపరను కొనసాగించి 104 మంది విద్యార్థులు 10 జీపీఏ గ్రేడ్ పాయింట్లు సాధించారని పాఠశాల చైర్మన్ రేవూరి జెన్నారెడ్డి తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో గత చరిత్ర కొనసాగిస్తూ ఎప్పటిలాగే మొదటి స్థానాన్ని నిలబెట్టుకున్నట్లు తెలిపారు. 77 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 61 మంది 9.7 జీపీఏ, 35 మంది 9.5 జీపీఏ, 37 మంది 9.3, 37 మంది విద్యార్థులు 9.2 జీపీఏ సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు మారినా విజయం మాత్రం కొనసాగించడం తేజస్వి పాఠశాల లక్ష్యమన్నారు. ఉత్తమ ఫలితాలు రావడానికి సహకరించిన బోధన, బోధనేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు చైర్మన్ రేవూరి జెన్నారెడ్డి, పిల్లమర్రి చంద్రశేఖర్, జేపీ.రావు, సంధ్య, సహజ అభినందనలు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

డిస్నీల్యాండ్ ప్రభంజనం



భూమ యశ్వంత్



మట్ట ప్రణీత్



మిట్టపల్లి శ్రీకాంత్



జాడి భవ్య

దామెర, ఏప్రిల్ 30 : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో దామెర మండలం ఒగ్లాపూర్‌లోని డిస్నీల్యాండ్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రభంజనం సృష్టించారు. పరీక్షకు హాజరైన మొత్తం 122 మంది విద్యార్థుల్లో నలుగురు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. ఇందులో విద్యార్థులు మట్ట ప్రణీత్‌యాదవ్, భూమ యశ్వంత్, మిట్టపల్లి శ్రీకాంత్, జాడి భవ్యలు 10 జీపీఏతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు కైవసం చేసుకున్నారు. అదే విధంగా ఆరుగురు విద్యార్థులు 9.8 జీపీఏ, 10 మంది విద్యార్థులు 9.7 జీపీఏ, మరో 11 మంది విద్యార్థులు 9.5 జీపీఏ, 8 మంది 9.3 జీపీఏ, 16 మంది 9.2 జీపీఏ, 12 మంది 9.0 జీపీఏతో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడంపై పాఠశాల ముఖ్య సలహాదారులు డి.మల్లయ్య, డి.సదయ్య, బి.లక్ష్మీనివాసం, కరస్పాండెంట్ డి.శోభారాణి, డైరెక్టర్లు డి.రాకేష్‌భాను, డి.దినేష్‌చందర్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

'పది'లో బాలికలే టాప్

హనుమకొండ జిల్లాలో 95.99 శాతం ఉత్తీర్ణత.. రాష్ట్రంలో 10వ స్థానం

వరంగల్ జిల్లాలో 92.2 శాతం ఉత్తీర్ణత.. 22వ స్థానానికే పరిమితం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో వరంగల్, హనుమకొండ జిల్లాల్లో బాలికలే టాప్‌గా నిలిచారు. మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రకటించిన ఫలితాల్లో 95.99శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంకు సాధించగా, వరంగల్ జిల్లాలో విద్యార్థులు 92.2శాతం ఉత్తీర్ణత సాధించి 22వ స్థానానికే పరిమితమైంది. హనుమకొండ జిల్లాలో 94.98 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించగా, 97.14 ఉత్తీర్ణత శాతంతో బాలికలు ముందంజలో ఉన్నారు. ఇక వరంగల్ జిల్లాలో 91.12 శాతం మంది బాలురు ఉత్తీర్ణత సాధించగా, 93.32 శాతం ఉత్తీర్ణతతో బాలికలే టాప్‌గా నిలిచారు.

వరంగల్ జిల్లాలో..

వరంగల్ జిల్లాలో గత ఏడాది ఫలితాలతో పోలిస్తే ఉత్తీర్ణత శాతం పెరిగినప్పటికీ రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్‌లో మాత్రం దిగజారి పోయింది. గత ఏడాది పదోతరగతి ఫలితాల్లో 89.61 శాతంతో రాష్ట్రస్థాయిలో 16వ స్థానంలో నిలువగా ఈఏడాది 92.2 ఉత్తీర్ణత శాతంతో 22వ స్థానంలోకి పడిపోయింది. ఈ ఏడాది మొత్తం 9,445 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 8,708 మంది ఉత్తీర్ణత (92.2శాతం) సాధించారు. ఇందులో 4,832 మంది బాలికలు, 4,613మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా 4,403మంది బాలురు 91.12శాతం, 4,305 మంది బాలికలు 93.32శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 76 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇందులో 18 జిల్లా పరిషత్ పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక ఎంజేపీటీ, ఒక మోడల్‌స్కూల్, ఒక టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌తో పాటు 54 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా మొత్తం 80మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించగా, 14 మంది విద్యార్థులు ప్రభుత్వ యాజమాన్య పాఠశాల విద్యార్థులు కాగా, 66 మంది ప్రైవేటు పాఠశాల విద్యార్థులు. 6 ఎయిడెడ్ పాఠశాలల్లో 82.43 శాతం ఉత్తీర్ణత, 2 ఆశ్రమ పాఠశాలల్లో 85.33, 6 బీసీ వెల్ఫేర్‌లో 98.46, 21 ప్రభుత్వ పాఠశాలల్లో 82.7, 10 కేజీబీవీల్లో 90.13, 6 మోడల్ స్కూళ్లలో 92.61, 124 ప్రైవేటు స్కూళ్లలో 96.17, ఒక టీఎస్ రెసిడెన్షియల్‌లో 97.47, 4 మైనారిటీ రెసిడెన్షిల్స్‌లో 98.01, 5 సోషల్ వెల్ఫేర్స్‌లో 97.16, 2 ట్రైబల్ వెల్ఫేర్స్‌లో 97.16, 100 జడ్పీల్లో 86.84 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.


హనుమకొండ జిల్లాలో..

హనుమకొండ జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 95.99 ఉత్తీర్ణత శాతంతో రాష్ట్ర స్థాయిలో 10వ స్థానంలో నిలిచింది. గత ఏడాది ఫలితాలతో పోలిస్తే గత ఏడాది 91.05 శాతం ఉత్తీర్ణత సాధించి 11వ స్థానంలో నిలువగా ఈ ఏడాది 95.99 ఉత్తీర్ణత శాతంతో ఒక స్థానం కిందకు దిగి 10వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది జరిగిన పరీక్షలకు జిల్లాలో మొత్తం 12,020మంది విద్యార్థులు హాజరు కాగా, 11,538మంది 95.99 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 6,395మంది బాలురు, 5,625మంది బాలికలు హాజరు కాగా 6,074 బాలురు 94.98 శాతం, 5,464మంది బాలికలు 97.14శాతం ఉత్తీర్ణత సాధించిన బాలికలు ముందు వరుసలో నిలిచారు. 18 ప్రభుత్వ పాఠశాలల్లో 84.17శాతం ఉత్తీర్ణత, 105 జడ్పీల్లో 91.38, 2 ఎయిడెడ్ స్కూళ్లలో 98.25, 3 మోడల్ స్కూళ్లలో 92.78, 9 కేజీబీవీల్లో 94.99. 3 రెసిడెన్షియల్స్‌లో 100, 8 సోషల్ వెల్ఫేర్లలో 97.87, 1 ట్రైబల్ వెల్ఫేర్‌లో 100, 8 ఎంజేపీటీల్లో 99.2, 6 మైనారిటీల్లో 96.13, 2 గిరిజన ఆశ్రమాల్లో 70.59, 151 ప్రైవేటు స్కూళ్లలో 98.46శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 151 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి. మొత్తం 346 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు.

విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంగా..

నేటి నుంచి విద్యుత్ భద్రతా వారోత్సవాలు

- విద్యుత్ షాక్ బారిన పడకుండా అవగాహన సదస్సులు
- సర్కిళ్ల వారీగా సిబ్బందికి సమావేశాలు
- వినియోగదారులకు కరపత్రాలు పంపిణీ



సీఎండీ దృష్టి

ఇటీవల ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని తల్లాడ సబ్‌స్టేషన్‌లో ప్రమాదం చోటు చేసుకోవడంతో విద్యుత్ భద్రతా నిబంధనలపై సీఎండీ సీరియస్‌గా ఉన్నారు. సిబ్బందికి పైస్థాయి అధికారులు భద్రతా నియమాలపై అవగాహన కల్పించకపోవడం వలనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు సీఎండీ అంచనాకు వచ్చారు. ప్రమాదాలను అరికట్టడం చాలెంజ్‌గా తీసుకున్న సీఎండీ.. భద్రతా వారోత్సవాలపై సీరియస్‌గా దృష్టి పెట్టినట్లు సమాచారం.

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 30: విద్యుత్‌షాక్‌కు గురై ప్రాణాలు పోకుండా ముందస్తుగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై విద్యుత్‌శాఖ సిబ్బందితోపాటు వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు మే 1 నుంచి వారంపాటు భద్రతా వారోత్సవాలను నిర్వహించనున్నది. ఈ మేరకు విద్యుత్‌శాఖ అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. ఎన్పీడీసీఎల్‌లోని 16 సర్కిల్స్ ఉండగా, ఒక్కొక్క రోజు ఒక సర్కిల్ పరిధిలో విద్యుత్‌షాక్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి, వినియోగదారులకు వేర్వేగా సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించనున్నారు. విద్యుత్ సరఫరాలో భాగంగా నిత్యం విద్యుత్ సబ్‌స్టేషన్‌ల వద్ద విధుల్లో ఉండే ఆపరేటర్స్, గ్రామాల్లో విధులు నిర్వర్తించే లైన్‌మెన్‌లకు విద్యుత్ షాక్‌కు గురయ్యే విధానం, దాని నుంచి విముక్తి పొందే పద్ధతులపై నైపుణ్యత కలిగిన వారిచే ప్రాక్టికల్‌గా ఈ వారంలో రోజుల్లో అవగాహన కల్పించనున్నారు.

అదే విధంగా వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు పట్టణాల్లోని కాలనీల్లో, మండలాలు, గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యుత్‌షాక్‌కు గురికాకుండా ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై అవగాహన కల్పించనున్నారు. ఈ మేరకు 'విద్యుత్ ప్రమాదాల నుంచి రక్షించుకుందాం... భద్రతా సూచనలు పాటిద్దాం..' అని ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేయడం, ఏ విధంగా విద్యుత్ షాక్‌కు గురవుతున్నారు.. దాని నుంచి ఎలా తప్పించుకోవాలి.. అనే దృశ్యాన్ని కళ్లకు కట్టేటట్లు బొమ్మలతో ముద్రించిన వాల్‌పోస్టర్లను అతికించి తద్వారా ప్రజలల్లో విద్యుత్‌షాక్ గురించి అవగాహన కల్పించబోతున్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలోకి వచ్చే ఉమ్మడి జిల్లాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్‌లో ఉన్న 16 సర్కిల్స్‌కు వాల్‌పోస్టర్, కరపత్రాలు, సిబ్బంది జేబులో పెట్టుకునే విధంగా భద్రతాసూత్రాలతో ముద్రించిన మెటీరియల్‌ను ఇప్పటికే విద్యుత్‌శాఖ చేరవేసింది. భద్రతా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ సర్కిల్స్‌లోని అధికారులు ఏర్పాట్లుపై దృష్టి సారించారు.

ప్రధానంగా సిబ్బందికి అవగాహన ముఖ్యం

- హనుమకొండ ఏడీఈ మల్లికార్జున్

విద్యుత్ ప్రమాదాలు తరుచుగా సిబ్బందికి జరుగుతున్నాయి. వారిని చైతన్యపరిచే పనిలో ఉన్నాం. వినియోగదారులల్లో అవగాహన కల్పించేందుకు ఈ భద్రతా వారోత్సవాల్లో కరపత్రాలు, వాల్‌పోస్టర్లను పంపిణీ చేయబోతున్నాం. విద్యుత్‌సిబ్బందితో పాటు వినియోగదారులు విద్యుత్‌పై అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉంటేనే ప్రమాదాల నుంచి బయటపడొచ్చు. ఏ రోజు, ఎక్కడ అవగాహన సదస్సు నిర్వహించాలనే షెడ్యూల్‌ను నేడు సిద్ధం చేసి రేపటి నుంచి వారోత్సవాల్లో పాల్గొంటాం.

పాటించాల్సిన సూత్రాలు

- వ్యవసాయం నిమిత్తం రైతులు పంపుసెట్లను వినియోగిస్తున్నప్పుడు కరెంట్ మోటర్లు కానీ, పైపుల కానీ, ఫుట్‌వాల్వులను అశ్రద్ధతో తాకరాదు. ఆ సమయాల్లో విద్యుత్ సరఫరా జరిగి ప్రమాదం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.
- వర్షాలు కురిసినప్పుడు విద్యుత్ స్థంభాలను, తెగిపడిన తీగలను, స్టాటర్లను, మోటార్లను తాకరాదు. వేలాడుతున్న కరెంట్ తీగల గురించి మీకు దగ్గర్లోని కరెంట్ ఆఫీస్, సంబంధిత అధికారులకు తెలియజేయాలి.
- డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం.
- సర్వీస్ వైర్లను వీధి దీపాలను సరిచేసేందుకు ఇతరులు విద్యుత్ స్తంభాలను ఎక్కరాదు, విద్యుత్ సిబ్బంది సహాయం తప్పనిసరిగా తీసుకోవాలి.
- ఇంటి వరండాలో మరియు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ దగ్గరలో (జీఐ) వైరును దండెంగా కట్టి తడిబట్టలను ఆరవేయడం ప్రమాదకరం. ఎవరికైనా కరెంట్‌షాక్ సంభవిస్తే దగ్గరగా ఉన్న వ్యక్తులు షాక్ గురైన వ్యక్తులను రక్షించాలన్న ఆత్రుతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని వస్తువులను వాడటమే సరైన పరిష్కారం.
- చేపల వేటకు విద్యుత్ తీగలను అమర్చి చేపలను పట్టడం వలన షాక్‌కు గురైచని పోతున్నారు. చేపలు పట్టడానికి విద్యుత్ తీగలు వాడరాదు.
- బోరు వేస్తున్నప్పుడు విద్యుత్ వైర్లు తాకి కొంత మంది చనిపోతున్నారు. బోర్లు వేస్తున్నప్పుడు పైన విద్యుత్ వైర్లు ఉన్నాయా లేదా అని ఒక సారి చూసుకొని జాగ్రత్తగా బోర్లు వేసుకోవాలి.
- జెండాలు ఎగుర వేస్తున్నప్పుడు జెండా పైపులు పైన విద్యుత్ వైర్‌కు తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వరికోతల సమయంలో హార్వెస్టర్స్‌కు విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయి. తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడటంతో షాక్‌కు గురై చనిపోతున్నారు. చార్జింగ్ బంద్ చేసి మాట్లాడాలి.
- జంతువుల నుంచి పంట రక్షణ కోసం విద్యుత్ ఫెన్సింగ్ వేస్తున్నారు. ఇది చట్టరీత్యా నేరం. విద్యుత్ కంచెలు వేయరాదు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి



విద్యుత్ భద్రత వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ టౌన్, ఏప్రిల్30: విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరణ్‌రెడ్డి పేర్కొన్నారు. నేటి నుంచి ఈ నెల 7వరకు నిర్వహించబోయే విద్యుత్ భద్రతా వారోత్సవాల పోస్టర్‌ను సీఎండీ వరణ్‌రెడ్డి డైరెక్టర్స్‌తో కలిసి మంగళవారం నక్కలగుట్టలోని విద్యుత్‌భవన్‌లో ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్పీడీసీఎల్ పరిధిలోని 16 సర్కిల్స్‌కు నియమించిన నోడల్ సీజీఎంలు వినియోగదారులకు విద్యుత్ భద్రత ప్రాముఖ్యత వివరించాలని సూచించారు. వారం పాటు విద్యుత్ భద్రత సమావేశాలు నిర్వహించి కరపత్రాల పంపిణీ చేయాలన్నారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్రస్థాయి విద్యుత్ సిబ్బంది లైన్‌మెన్, లైన్ ఇన్స్‌పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్, సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్స్‌ను సంప్రదించి సేవలను పొందాలన్నారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18004250028, 1912 లను సంప్రదించాలన్నారు. ఇన్‌చార్జి డైరెక్టర్లు బి.అశోక్, వి.మోహన్‌రావు, టి.సదర్‌లాల్, వి.తిరుపతిరెడ్డి, సీజీఎంలు మధుసూదన్, కె.ఎన్.గుట్ట, ప్రభాకర్, కిషన్, రాజు చౌహాన్, అశోక్, రవీంద్రనాథ్, జాయింట్ సెక్రెటరీ రమేశ్ పాల్గొన్నారు.

ఆటాడుకుందాం.. రా..

- నేటి నుంచి 31 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు
- అర్బన్‌లో 17 క్రీడాంశాలలో నెల రోజుల పాటు శిక్షణ
- ముగిసిన క్రీడా శిక్షణ శిబిరాల దరఖాస్తుల స్వీకరణ



జేఎన్ఎస్‌లో క్రికెట్ స్టేడియంలో క్రికెట్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న కోచ్

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 30: వరంగల్, హనుమకొండ జిల్లాల క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ)లతో పాటు జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియం, ఖిలా వరంగల్ క్రీడా మైదానాలలో మే 1నుంచి 31వరకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో విద్యార్థులకు మానసిక ప్రశాంతతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ శిబిరాలు దోహదపడనున్నాయి. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు, చిన్నారులు ఇలాంటి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొనడం ద్వారా శరీర వ్యాయామంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, వైద్య నిపుణులు చెపుతున్నారు. వేసవి సెలవులు రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను తీసుకొని వారికి నచ్చిన క్రీడాంశాలలో తర్ఫీదులు నేర్పించడానికి క్రీడామైదానాలకు బారులు తీరుతున్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వరంగల్, హనుమకొండ జిల్లాల నుంచి వివిధ క్రీడాంశాలలో నిర్వహించనున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో చేరడానికి నెల రోజులుగా విద్యార్థులు, చిన్నారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా మంగళవారంతో గడువు ముగిసింది. దీంతో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా నగరంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి 955 మందికి పైగా దరఖాస్తులు వచ్చినట్లు హనుమకొండ జిల్లా క్రీడల అధికారి జి. అశోక్‌కుమార్ తెలిపారు. అదే విధంగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ మండల కేంద్రాలతో పాటు ఓసిటీలో 14 క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయగా నెలరోజుల పాటు నిర్వహించున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో 500మంది క్రీడాకారుల నుంచి దరఖాస్తులను వచ్చినట్లు వరంగల్ డీవైఎస్‌వో సత్యవాణి తెలిపారు. శిక్షణ శిబిరాలలో పాల్గొననున్న విద్యార్థులకు కోసం తగిన వసతులను జిల్లా స్పోర్ట్స్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసి ప్రారంభానికి రంగం సిద్ధం చేశారు.

యేటా జేఎస్ క్రీడా మైదానంతో పాటు హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని వివిధ మండల కేంద్రాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయనున్నారు. డీఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించే కొన్ని క్రీడలకు పే అండ్ ప్లే (నామమాత్రపు) రుసుముతో అనుభవజ్ఞులైన కోచ్‌ల ద్వారా పలు క్రీడాంశాలలో వారంలో ఆదివారం మినహాయించి మిగతా రోజుల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ అందిస్తారు. మే1 నుంచి 31వరకు నెల రోజుల పాటు అర్బన్‌లో 17 క్రీడల్లో శిక్షణ అందించే విధంగా, రూరల్‌లో 14క్రీడల్లో క్రీడా శిక్షణ ఇచ్చేందుకు తగిన ఏర్పాట్లను జిల్లా స్పోర్ట్స్ అధికారులు పూర్తి చేశారు. శిబిరాలలో పాల్గొనేందుకు చిన్నారులు యువత మైదానాల వైపు క్యూ కడుతున్నారు. 4వతరగతి చదువుతున్న బాలబాలికల నుంచి ఇంటర్మీడియట్ వరకు చదుతున్న యువత శిక్షణ శిబిరాలలో పాల్గొనవచ్చు. ప్రతీ రోజు ఉదయం 6నుంచి 9 వరకు, సాయత్రం 4నుంచి 6 గంటల వరకు శిక్షణను అందించనున్నారు. అదే విధంగా నెల పాటు శిక్షణ శిబిరంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి సర్టిఫికెట్ ఇస్తారు.

జేఎన్ఎస్‌లో నిర్వహించనున్న క్రీడలు

అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, క్రికెట్, బ్యాడ్మింటన్, కిక్‌బాక్సింగ్, బాక్సింగ్, ఖోఖో, లాన్‌టెన్నిస్, హాకీ, టెన్నికాయిట్, యోగా, తైక్వాండో, సాఫ్ట్‌బాల్, వాలీబాల్, నెట్‌బాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, రెజ్లింగ్, జూడో క్రీడాంశాలలో శిక్షణ శిబిరాలను నిర్వహిస్తారు.

జేఎన్ఎస్‌లో శిక్షణ అందించనున్న డీఎస్ఏ కోచ్‌లు

అథ్లెటిక్స్	ఎస్.శ్రీమన్నారాయణ	94410 86556
హ్యాండ్‌బాల్	బి.విష్ణువర్ధన్	73864 69301
బాస్కెట్‌బాల్	కె.ప్రశాంత్	99492 71564
వాలీబాల్	జీవన్	94405 29916
క్రికెట్	ఎండీ.అఫ్జల్	90100 02889
జిమ్నాస్టిక్స్	వి.నరేందర్	93920 15280
కబడ్డీ	ఓ.శంకర్	80084 69219
బ్యాడ్మింటన్	కె.రమేష్	98492 76234
రెజ్లింగ్	కె.రాజు	91828 54789
బాక్సింగ్	డి.ప్రభుదాస్	96429 63577
జూడో	కె.రాజు	91828 54789
లాన్‌టెన్నిస్	పి. వెంకటేశ్వర్లు	90106 84926
కిక్‌బాక్సింగ్	ఎస్. తిరుపతి	95507 17626
టెన్నీకాయిట్	ఎం.డి. జాహార్ హైమద్	98498 11166
తైక్వాండో	జి.వెంకటస్వామి	98487 64889
సాఫ్ట్‌బాల్	పి.వినయ్‌కుమార్	98494 14649
నెట్‌బాల్	లిల్లీఫోరెన్సీ	96182 70940

హనుమకొండ జిల్లా పరిధిలోని గ్రామీణప్రాంతాలలో నిర్వహించనున్న క్రీడలు, కోచ్‌ల వివరాలు

బాక్సింగ్	ఎం.ప్రవీణ్	ధర్మసాగర్ మండలం	95338 89242
కిక్‌బాక్సింగ్	ఎస్.సాంబశివ	ముల్కనూర్, భీమదేవరపల్లి మండలం	75694 02526
సాఫ్ట్‌బాల్	టి.నాగరాజు	ఒంటిమామిడిపల్లి, ఐనవోలు మండలం	96180 06756
కబడ్డీ	వెంకటస్వామి	గట్ల నర్సింగాపూర్, భీమదేవరపల్లి మండలం	99593 59760
బాక్సింగ్	ఎస్.పార్థసారథి	హసన్‌పర్తి మండలం	98497 60799
తైక్వాండో	ఎ.రాజు	పున్నేలు, ఐనవోలు మండలం	80197 55179
కబడ్డీ	పి.కిషన్	భీమారం, హసన్‌పర్తి మండలం	99633 42872
కబడ్డీ	పి.సునీల్‌కుమార్	భీమదేవరపల్లి మండలం	97044 83801
రెజ్లింగ్	సీహెచ్. ప్రీతమ్	తక్కళ్లపాడు, దామెర మండలం	63019 68679

వరంగల్ ఓసిటీతోపాటు గ్రామీణ క్రీడా మైదానాలలో నిర్వహించనున్న క్రీడలు, కోచ్‌ల వివరాలు

క్రికెట్	వై.సుమన్	వరంగల్ ఓసిటీ	89190 69469
జూడో	ఎం.కుమారస్వామి	కెమిస్ట్రీ భవన్ వరంగల్	93909 55372
రెజ్లింగ్	ఎస్. మహేష్	మినీ స్టేడియం నర్సంపేట	63052 71260
కబడ్డీ	వై.రవికుమార్	మినీ స్టేడియం నర్సంపేట	96666 23438
వాలీబాల్	రతన్‌సింగ్‌రాథోడ్	నెక్కొండ మండలం	94947 89808
రెజ్లింగ్	ఈ.దేవేందర్	దుగ్గొండి మండలం	76739 86515
వాలీబాల్	వి.రాజేష్	ఖానాపురం మండలం	93989 13478
ఖోఖో	కె.రాంబాబు	గీసుగొండ మండలం	98666 39658
అథ్లెటిక్స్	యు.శేఖర్	ఖానాపురం మండలం	81061 67258
హ్యాండ్‌బాల్	ఎం.అరుణ్	కరీమాబాద్	88013 70756
జూడో	టి.రోహన్‌సింగ్	ఉర్సుగుట్ట	75691 98464
హాకీ	ఎం.ఎ అన్వర్	రాయపర్తి మండలం	99497 81978
సాఫ్ట్‌బాల్	ఎ.సందీప్‌కుమార్	గీసుకొండ మండలం	63040 06936
రెజ్లింగ్	కె.విజేందర్	నలబెల్లి మండలం	79977 82341



సీఎం సభలో కార్యకర్తల జోష్..

రేగొండలో జరిగిన కాంగ్రెస్ జన జాతర సభకు హాజరైన ప్రజలు



ప్రజాస్వామ్యం బతకాలంటే.. కాంగ్రెస్ గెలవాల్సిందే..

▸▸ బీజేపీ వస్తే రాజ్యాంగ హక్కులు మాయం ▸▸ జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ జనజాతర సభలో సీఎం రేవంత్‌రెడ్డి

భూపాలపల్లిటౌన్/ రేగొండ/గణపురం, ఏప్రిల్ 30 : ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ గెలవాల్సిందేనని, మళ్లీ బీజేపీ వస్తే రాజ్యాంగ హక్కులు మాయమేనని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా రేగొండలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షతన నిర్వహించిన జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రయోజనాలు దెబ్బతీసేలా రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్రను ప్రశ్నిస్తే అమిత్‌షాకు కేసీఆర్ ఆవహించినట్లు ఉందని, అందుకే కేసీఆర్ తరహాలో తనపై తప్పుడు కేసులు పెట్టి నిర్బంధించే ప్రయత్నం చేస్తున్నారని, ఢిల్లీ పోలీసులను గాంధీభవన్‌కు పంపి అరెస్టు చేయిస్తున్నారని ఆరోపించారు. గుజరాత్ పెత్తనమో, తెలంగాణ ప్రజల పౌరుషమో ఈ ఎన్నికలు తేల్చనున్నాయని, రజాకార్లను తరిమి కొట్టిన చరిత్ర ఈ గడ్డకుందని, ఢిల్లీ పోలీసులనే కాదు.. సరిహద్దుల్లోని సైన్యాన్ని తెచ్చుకున్నా భయపడేదేలేదన్నారు. పదేళ్ల బీజేపీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రస్తుతం జరిగే ఎన్నికలు ఫైనల్స్ లాంటివన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్నా.. జయశంకర్ పుట్టిన గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా కూడా మార్చలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలో రాగానే దానిని నెరవేర్చామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కార్యకర్తల బాధ్యత తీరలేదని, కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం వచ్చేలా పనిచేసి ఫైనల్స్ మనమే గెలిచేలా కృషి చేయాలన్నారు. దేశంలో హంగ్ వస్తుందని, 12 సీట్లు ఇస్తే కేంద్రంలో చక్రం తిప్పుతానని, సంకీర్ణ ప్రభుత్వంలో నామ నాగేశ్వర్‌రావును మంత్రిని చేస్తానని కేసీఆర్ అంటున్నారు.. ఇండియా కూటమిలోకి వచ్చేందుకు కేసీఆర్ ప్రయత్నం చేసినా చేర్చుకునే ప్రసక్తే లేదని అన్నారు. బీజేపీ. బీఆర్ఎస్‌ల మధ్య చీకటి ఒప్పందం ఉందనడానికి ఆ పార్టీ బరిలోకి దింపిన బలహీనమైన అభ్యర్థులు, ఖమ్మంలో కేసీఆర్ వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. కారు ఎప్పుడో కరాబైందని, ఇక దానిని తూకానికి వేయడమే మిగిలిందన్నారు. రిజర్వేషన్ల రద్దును ప్రశ్నిస్తే కేసులతో బెదిరిస్తున్న కేంద్రానికి 400సీట్లు అందుకే కావాలా అని ప్రశ్నించారు. భారత్ జోడో యాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించారు కాబట్టే తమ నాయకుడు రాహుల్‌గాంధీ బీసీ జనగణన చేపట్టి రిజర్వేషన్లను పెంచాలనే నిర్ణయాన్ని తీసుకున్నారని చెప్పారు. బీజేపీ నాయకులు దీనిపై ఎందుకు స్పష్టత నివ్వడం లేదని, ఈ దేశంలో ప్రశ్నించడమే నేరమా అని సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు స్పష్టమని తేలిందన్నారు. ప్రజాస్వామ్యం బతికుండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. అదే బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు ఉండవని, అంబేద్కర్ ఇచ్చిన హక్కులు కాలరాయబడతాయని, పౌర సమాజం ఇక మిగలదన్నారు. ఈ క్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉద్యోగాలు ఇవ్వలేదని, పరిశ్రమలు స్థాపించలేదని, పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని, ఐటీ కారిడార్ లేదని తీవ్ర విమర్శలు చేశారు. నిరుపేద కుటుంబాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కడియం కావ్యను 2లక్షల మెజార్టీతో గెలిపిస్తే వరంగల్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ఈ బహిరంగ సభలో మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే, వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి రేవూరి ప్రకాష్‌రెడ్డి, నియోజకవర్గ పార్లమెంట్ ఇన్‌చార్జి కత్తి వెంకటస్వామి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ దయాకర్, నాయకులు దొమ్మాటి సాంబయ్య, పుల్ల పద్మావతి, వెంకట్రామిరెడ్డి, జయశంకర్ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ కౌన్సిల్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రామ్ నర్సింహారెడ్డి, పెరుమాండ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గంటన్నర ఆలస్యంగా..

షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి మధ్యాహ్నం సభా ప్రాంగణానికి రావాల్సి ఉండగా దాదాపు గంట పదిహేను నిమిషాలు ఆలస్యంగా వచ్చారు. అప్పటిదాకా స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల ప్రసంగాలు కొనసాగగా రేవంత్ రెడ్డి వేదికపైకి చేరుకోగానే సభా ప్రాంగణమంతా రేవంత్‌రెడ్డి నినాదాలతో మార్మోగింది. ఆయన ప్రసంగిస్తుంన సేపు సభికులు ఉత్సాహంగా స్పందించారు. సభకు దాదాపు 50వేల మందికి పైగా జనం హాజరుకావడంతో కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం కొట్టొచ్చినట్టు కనిపించింది.

ఆలోచింపజేసిన 'గాడిదగుడ్డు'



ముఖ్యమంత్రి జనజాతర బహిరంగ సభ వేదికపై ఏర్పాటు చేసిన గాడిద గుడ్డు ఆకారం ఆలోచింపజేసింది. వేదికకు ఎడమ భాగాన ఏర్పాటు చేసిన ఈ ఆకారం అంతర్యం ఏంటో ఎవరికి అర్థం కాక సభకు హాజరైన జనం చర్చించుకున్నారు. కేంద్ర ప్రభుత్వం పదేళ్లలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చక పోగా రాష్ట్రానికి శూన్య హస్తం చూపిందన్న భావన స్ఫురించేలా గాడిద గుడ్డు కాన్సెప్ట్‌ను గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ఏర్పాటు చేయించారు. ముఖ్యమంత్రి ప్రసంగానికి ముందు నాయకులు ఈ గాడిద గుడ్డు అంశాన్ని వివరించారు.

కాంగ్రెస్‌తోనే బడుగులకు న్యాయం : సీతక్క, మంత్రి



కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం జరుగుతుంది. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి గడిచిన 10ఏళ్లలో తెలంగాణ ప్రాంతాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. పైగా రైతులు నష్టపోయే నల్లచట్టాలను తీసుకువచ్చే ప్రయత్నం చేసి వందలాది మంది రైతుల మృత్యువాతకు కారణమయ్యారు. రాష్ట్రంలో కేసీఆర్ దోచుకుతింటే.. దేశంలో ప్రధాని మోదీ అదాని, అంబానీలకు కట్టబెట్టారు.

రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలి :
- దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అత్యధిక సీట్లు సాధించుకుని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావాలి. రాహుల్‌గాంధీ ప్రధాని అయితేనే దేశంలో రైతులకు, యువతకు, మహిళలకు, నిరుద్యోగులకు, సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుంది.

కావ్యను పార్లమెంటుకు పంపాలి :
- కొండా సురేఖ, మంత్రి



మే నెల 13న జరిగే ఎన్నికల్లో కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది. కడియం కావ్య గెలిస్తే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి :
- కడియం కావ్య, ఎంపీ అభ్యర్థి



నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రైతులకు, యువతకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుంది. ఇప్పటి వరకు దేశంలో బీజేపీ ప్రభుత్వం రైతులన చిన్నచూపు చూసింది. పరకాల, భూపాలపల్లి ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్‌గా ఏర్పాటు చేపిస్తాం.

70వేల మెజార్టీ ఖాయం :
- గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్యే



భూపాలపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి 70వేల ఓట్లు మెజార్టీ రావడం ఖాయం. సీఎం రేవంత్‌రెడ్డికి భూపాలపల్లి నియోజకవర్గానికి ఎంతో అనుబంధం ఉంది. డీబీఎం 38 కాలువ ఎన్టీఆర్ హయాంలో నిర్మాణమైతే ఇప్పటివరకు వాటి నుంచి చుక్కనీరు లేదన్నారు. కానీ ఇప్పుడు దానిని వినియోగంలోకి తీసుకువస్తాం.

నేడు మానుకోటకు కేసీఆర్

మహబూబాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం మాజీ సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన మానుకోటలో నేడు సాయంత్రం 6 గంటలకు ఆయన రోడ్‌షో నిర్వహించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మహబూబాబాద్‌కు రానున్నారు. పట్టణ శివారులో మాజీ సీఎం కేసీఆర్‌కు ఘనస్వాగతం పలుకనున్నారు. కేసీఆర్ రోడ్‌షోకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆస్పత్రి నుంచి నెహ్రూసెంటర్ మీదుగా ఇందిరాగాంధీ సెంటర్ వరకు రోడ్‌షో జరుగనుంది. అక్కడే బస్సుపై నుంచి ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించనున్నారు. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి, రోడ్‌షోను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు.

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం

▸▸ బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి
▸▸ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్



మాట్లాడుతున్న రాజయ్య, ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్

జఫర్‌గఢ్, ఏప్రిల్ 30: ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ విమర్శించారు. జఫర్‌గఢ్ మండలం కూనూరులో మంగళవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హామీలను అమలు చేయని కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లడిగే అర్హత లేదని, కేంద్రంలోని బీజేపీ పాలనలో ప్రజలు దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత ఏర్పాటైన బీఆర్ఎస్ ప్రభుత్వం.. అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి తొలుత తన పదవికి రాజీనామా చేసి నీతి, నిజాయితీలపై మాట్లాడాలని హితవు పలికారు. కేసీఆర్‌కు వరంగల్ ప్రజలపై ఎంతో ప్రేమ ఉందని, నాడు ఆయన సీఎంగా ఉన్నప్పుడు వరంగల్ అభివృద్ధి కోసం నిధులు వెచ్చించి.. పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రజల వద్దకు పాలన, అభివృద్ధి కోసమే వరంగల్‌ను ఆరు జిల్లాలుగా చేశారన్నారు. మామునూరు విమానాశ్రయంతో పాటు వరంగల్‌ను పారిశ్రామిక, వివిధ రంగాల్లో మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తనను ఆదరించి.. ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ.. కడియం శ్రీహరి తన స్వార్థం కోసమే కాంగ్రెస్‌లో చేరాడన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిందేమీ లేదన్నారు. సుధీర్‌కుమార్‌కు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో భారీ మెజార్టీని అందిస్తామని రాజయ్య అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి.జయపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మీడియా సమావేశంలో పార్టీ నియోజకవర్గ సమన్వయ నేతలు ఆకుల కుమార్, పి.మహేందర్‌రెడ్డి, టి.సురేశ్‌కుమార్, కడారి శంకర్, పెంతల రాజ్‌కుమార్, చిర్ర చందర్, ఎన్.ఎల్లమ్మ, తదతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలపై చైతన్యపరచాలి

పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా శ్రేణులు కష్టపడి పని చేయాలని వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జఫర్‌గఢ్ మండలంలోని రఘునాథ్‌పల్లి, కూనూరు, తిడుగు, తదితర గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు.

కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

▸▸ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, ఏప్రిల్ 30: నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మొద్దని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తూరు, బందనపెల్లి, సూర్య తండా, ఏకే తండాల్లో వేరు వేరుగా బీఆర్ఎస్ గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోయినందున ఈ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతూ కాలం వెళ్లదీస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్, మండల నాయకులు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

బీజేపీతోనే సుస్థిర పాలన

▸▸ వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్
▸▸ వేలేరు మండల కేంద్రంలో రోడ్డుషో



వేలేరు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి రమేష్

వేలేరు(ధర్మసాగర్) ఏప్రిల్ 30: బీజేపీతోనే దేశానికి సుస్థిర పాలన సాధ్యమవుతుందని వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. మంగళవారం వేలేరు మండల కేంద్రంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. పేదల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని కొనియాడారు. పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నారన్నారు. కరోనా సమయంలో ప్రపంచమే చేతులేత్తేస్తే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతీ వ్యక్తికి ఉచితంగా కరోనా టీకాలను పంపిణీ చేసి కష్టకాలంలో ప్రాణాలను కాపాడారని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరికి ఆరు కిలోల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేశారన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించి ఎస్సీల ఆత్మ గౌరవన్ని నిలిపారన్నారు. వరంగల్ లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గల ప్రజలు తనను పార్లమెంట్‌కు పంపితే అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా అరూరి రమేష్ హామీ ఇచ్చారు. తాను భూకబ్జాలు చేశారని మాట్లాతున్నారని, తాను 1994లో ఎంఏ పూర్తిచేసి కాంట్రాక్టర్‌గా పేదల కోసం సాయం చేశానని గుర్తు చేశారు. ఇదే ఘన్‌పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరిని దళితులు తరిమికొట్టిన విషయాన్ని మరిచి పోవద్దని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిలుక విజయరావు, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, మండల ఇన్‌చార్జి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

అరూరి రమేష్‌ను గెలిపించాలి

▸▸ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సుకుమార్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 30: వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను చిత్తుగా ఓడించి, బీజేపీ పార్టీ అభ్యర్థి అరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపును ఆకాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ ఆధ్వర్యంలో 7వ డివిజన్ కంచరకుంట్ల, ఏషియన్‌మాల్ ప్రాంతాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి రాజారపు కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు రజిని కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కంజర్ల కిరణ్ మాదిగ, రాజ్‌కుమార్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, గూటం మనోజ్ మాదిగ పాల్గొన్నారు.

నా బిడ్డను ఆశీర్వదించండి..

▸▸ పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాది
▸▸ మాజీ ఉప ముఖ్య మంత్రి కడియం శ్రీహరి

న్యూశాయంపేట, ఏప్రిల్ 30: 'నా బిడ్డను మీ చేతుల్లో పెడుతున్నా.. మీ బిడ్డగా ఆశీర్వదించి రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిపించండి' అని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. హనుమకొండ హంటర్‌రోడ్‌లోని డీ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా నిర్వహించిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను రాజకీయ నాయకుడిగా ఎదగడానికి సీపీఐ, సీపీఎం పార్టీలే కారణమన్నారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చిన ఆయన.. బడాబాబులు రూ.కోట్ల విలువ చేసే భూములు కబ్జా చేస్తే ఎవరికీ కనిపంచదు కానీ 50 గజాల స్థలంలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజల గుడిసెలను తొలగించడం సరైంది కాదన్నారు. వామపక్ష పోరాటాలతోనే బీజేపీకి అడ్డుకట్టవేయగలమని, దేశంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. బీజేపీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతోందన్నారు. మే 13వ తేదీన జరిగే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.





సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి, నాగయ్య

దేశంలో మహిళలకు రక్షణ లేదు

బీజేపీ ప్రభుత్వంలో దేశంలో మహిళలకు రక్షణ లేదని వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. ధనికులకు దోచిపెట్టే పార్టీ బీజేపీ అని, పేదలకు పంచి పెట్టే పార్టీ కాంగ్రెస్ అని, పేదల పక్షాన కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని, రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టులు బలపరిచిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని మౌళిక సూత్రాలైన లౌకిక, ప్రజాస్వామ్య, సామ్యవాద విలువలను కాలరాస్తూ రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న బీజేపీ పార్టీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ కడియం కావ్యను గెలిపించేందుకు సీపీఎం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటేష్, సీపీఎం జిల్లా నాయకులు చక్రపాణి, రంగయ్య, కనకారెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దేశంలోనే కాజీపేట డీజిల్ షెడ్ రోల్ మోడల్

కాజీపేట, ఏప్రిల్ 30 : ఇండియన్ రైల్వేలో కాజీపేట డీజిల్‌షెడ్ ఓ రోల్‌మోడల్‌గా ప్రాచుర్యం పొందిందని, షెడ్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేసి మరిన్ని అవార్డులు వచ్చేలా తోడ్పాటు అందించాలని సీనియర్ డీఎంఈ స్వరాజ్ కుమార్ అన్నారు. కాజీపేట డీజిల్‌షెడ్‌లో మంగళవారం 51వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డీఎంఈ స్వరాజ్‌కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. కాజీపేటలో ఏప్రిల్ 21, 1973 సంవత్సరంలో ప్రారంభమైన ఈ షెడ్‌లో ప్రస్తుతం 140 ఎలక్ట్రిక్, డీజిల్‌లోకోలకు మరమ్మత్తులుచేస్తూ, దేశంలోనే బెస్ట్ మెయింటనెన్స్ అవార్డు దక్కించుకుందన్నారు. అనంతరం రైల్వే కార్మికుల పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత రైల్వే కార్మికులకు సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో షెడ్ డీఎంఈ అనికేత్, ఏడీఎంఈ భానుప్రకాశ్, ఏసీఎంటీ అతుల్ ద్వివేజీ, ఏసీటీఎం రవీంద్రకుమార్‌తోపాటు కార్మికులు పెద్దఎత్తున హాజరయ్యారు.

టెన్త్‌లో ఏకశిల విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు



విద్యార్థులను అభినందిస్తున్న ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: పదో తరగతి పరీక్షా ఫలితాలలో ఏకశిల విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి తెలిపారు. మంగళవారం హసన్‌పర్తి మండలం పెంబర్తిలోని ఏకశిల టెక్నో స్కూల్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. పదో తరగతి ఫలితాల్లో 11 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించినట్లు వెల్లడించారు. 100శాతం ఉత్తీర్ణత సాధించామని, విద్యార్థుల మెరుగైన భవిత కోసం ఏకశిలా విద్యాసంస్థలు అహర్నిశలు కృషి చేస్తాయని అన్నారు. ఇంతటి విజయానికి అధ్యాపకుల సమష్టి కృషి, యాజమాన్యం నిరంతర పర్యవేక్షణతోపాటు చక్కటి ప్రణాళికతో సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల డైరెక్టర్ సువిజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కేడి స్వర్ణరాజ్, అకాడమిక్ ఇన్‌చార్జి జి.రాంప్రసాద్, ఉపాధ్యాయులు రవి, కీర్తన, అరవింద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ ఫలితాల్లో శివాని విద్యార్థుల విశ్వరూపం



ఆవుల అక్షయ | ఎ. నిచిత | పి. సంజన

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శివాని గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న శివాని హైస్కూల్స్ విద్యార్థులు మరోసారి విజయదుందుభి మోగించినట్లు కరస్పాండెంట్ టి.స్వామి తెలిపారు. ఆవుల అక్షయ, ఎ. నిచిత, పి.సంజన 9.8 జీపీఏ సాధించినట్లు తెలిపారు. యూ.సాయినాథ్, టి.శ్రీసాయి హిమవరి, ఎం.మేఘన, జి.రష్మిక 9.7 జీపీఏ సాధించి పాఠశాల పేరు నిలబెట్టారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, టి.రాజు, ఎన్.రమేశ్, ఎ.మురళీధర్, వి.సురేశ్, ఎస్.సంతోష్‌రెడ్డి అభినందించారు.

పదిలో రామన్ విద్యార్థుల సత్తా



విజయకేతనం చూపుతున్న పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో రామన్ హైస్కూల్ విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. కె.శాన్వికా రెడ్డి, టి.సునయన సూరి 10/10 గ్రేడ్ పాయింట్లు పొందారన్నారు. 8 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 4 మంది 9.7 జీపీఏతో ఉత్తీర్ణ సాధించారని, 72 శాతం మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాజేష్ కుమార్, డైరెక్టర్ పురుషోత్తం, ప్రిన్సిపాల్స్ స్రవంతి, రజిత, వైస్ ప్రిన్సిపాల్ అనుపమ అభినందించారు.

ప్రోగ్రెస్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



పి. మహతి | రాజమణి | నితిన్

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో ప్రోగ్రెస్ పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం విడుదల అయిన టెన్త్ ఫలితాల్లో 57 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 32 మంది విద్యార్థులు 9.0పైన జీపీఏ సాధించి పాఠశాల విజయపరంపరను కొనసాగించినట్లు పేర్కొన్నారు. పైళ్ల మహతి 10/10 జీపీఏ, రాజమణి, రిక్షిత, నితిన్‌లు 9.8 జీపీఏ సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రభాకర్‌రెడ్డితోపాటు పాఠశాల డైరెక్టర్ మల్లాడి ఆశీష్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో సాకేత జయకేతనం



ఎస్. వివేక్

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: పది ఫలితాల్లో సాకేత హైస్కూల్ జయకేతనం ఎగురవేశారు. భీమారంలో గత 28 ఏళ్లుగా ఫలితాల విజయపరంపర కొనసాగిస్తుందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల అన్నారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఎస్. వివేక్ 10 జీపీఏ సాధించగా, జె. దీక్షిత 9.8, ఎస్. అమృతవర్షిణి, జి. జ్యోతిప్రియ 9.7, బి. ప్రవస్థి 9.5, బి. సుశాంత్, కె. సంజయ్ 9.3 జీపీఏ సాధించారు. వీరితో పాటు 15 మంది 8.5 జీపీఏకు పైగా సాధించినట్లు ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు.

పదోతరగతిలో ఆర్యభట్ట ప్రభంజనం



నాగప్రసీద | లాస్యనాయక్ | హరిత్ర | వైష్ణవి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పది ఫలితాల్లో ఆర్యభట్ట పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ పాఠశాల డైరెక్టర్ నరేష్ చంద్ర భారత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వీణచంద్ర భారతతో కలిసి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. నాగప్రసీద, లాస్యనాయక్, హరిత్ర, వైష్ణవి తదితరులు 10 జీపీఏ సాధించగా, సాహితిశ్రీ, పూజ, అభినవ్ ప్రీతమ్, నందిని పటేల్‌లు 9.8 జీపీఏ సాధించారు. వీరితో పాటు మరో 4గురు విద్యార్థులు 9.7 జీపీఏ, 31 మందికి 9 జీపీఏ పైగా సాధించారు. అలాగే గణితంలో 25 మంది, సైన్స్‌లో 29 మంది 10 జీపీఏ సాధించినట్లు నరేష్ తెలిపారు. పటిష్టమైన ప్రణాళికతో విద్యాబోధన చేస్తున్నందునే 100 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ప్రతీ ఏడు ఫలితాల ప్రభంజనం సాగిస్తున్న విద్యార్థులకు అభినందనలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సారి అరూరిని దెబ్బకొడితే లేవద్దు..

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఐనవోలు, ఏప్రిల్ 30 : 'గత అసెంబ్లీ ఎన్నికల్లో అరూరి రమేష్‌ను వర్ధన్నపేట ప్రజలు దెబ్బకొడితే మైండ్ బ్లాంక్ అయింది.. మళ్లీ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా వస్తుండు.. ఈ సారి కొట్టేదెబ్బకు లేవకుండా కావాలి..' అని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల బూత్ ఇన్‌చార్జుల సమావేశం మంగళవారం ఐనవోలు ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ.. అరూరి రమేష్ భూ కబ్జాదారుడు, ప్రతీ మండలానికి ఒక గెస్ట్‌హౌస్ నిర్మించుకొని వందల ఎకరాల భూముల కబ్జాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రజలు చావుదెబ్బకొట్టినా మళ్లీ బీజేపీ ముసుగులో వస్తున్న అతడిని మళ్లీ నిలబడకుండా చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. మేనిఫెస్టోలోని ఐదు గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నిక ఒక అవినీతిపరుడు, సేవకురాలికి జరుగుతున్న యుద్ధం అని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో త్వరలోనే మామునూరుకు విమానాశ్రయాన్ని తీసుకవస్తానన్నారు. కడియం కావ్యకు మండలం నుంచి భారీ మెజారిటీని అందించాలని కార్యకర్తలకు సూచించారు.

ఎంపీ అభ్యర్థి కడియం కావ్య మాట్లాడుతూ.. వర్ధన్నపేట, ఐనవోలు మం డలాల మహిళలకు డాక్టర్‌గానే కాకుండా కడియం ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త కుందూరు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ మార్నేని మధుమతి, పీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్, నియోజకవర్గ ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, డీసీసీబీ చైర్మన్ రవీందర్రావు తదితరులు ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సాహితీ సదస్సుపై దాడి అనాగరికం

కాళోజీ జంక్షన్, ఏప్రిల్ 30: సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 28న కేయూలో నిర్వహించిన సాహితీ సదస్సుపై ఏబీవీపీ విద్యార్థి సంఘం దాడి చేయడం అనాగరికమైన, అప్రజాస్వామికమైన చర్యగా ఉభయ రాష్ట్రాల మానవహక్కుల వేదిక సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.జీవన్‌కుమార్, వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య ఒక సంయుక్త ప్రకటనలో అభివర్ణించారు. భౌతిక దాడికి గురైన సాహితీవేత్తలతో ప్రభుత్వ ప్రతినిధులు మాట్లాడి వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని, ఇటువంటి మూక దాడులు పునరావృత్తం కాకుండా ప్రజాస్వామ్య సంస్కృతిని కాపాడాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. దాడికి పాల్పడిన వ్యక్తులపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మానవ హక్కుల వేదిక నాయకులు డిమాండ్ చేశారు.



కాళోజీ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

మతోన్మాదుల దాడిని ఖండించండి

కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన లౌకిక అభ్యుదయ కవుల రాష్ట్ర సదస్సుపై మతోన్మాదుల దాడిని ఖండించాల్సిందిగా జిల్లా కులవివక్ష పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ కవి శ్రీశ్రీ శత జయంతి ఉత్సవాలను కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య ఆధ్వర్యంలో కాళోజీ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కాళోజీ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కంచెర్ల కుమారస్వామి, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గబ్బెట రామ్‌కుమార్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

పది ఫలితాలలో గురుకుల విద్యార్థినుల ప్రతిభ



హనుమకొండ కలె క్టరేట్, ఏప్రిల్ 30: 10వ తరగతి ఫలితాలలో హనుమకొండ హంటర్‌రో డ్‌లో ఉన్న ధర్మసాగర్ సాంఘిక సంక్షేమ బాలిక ల గురుకుల పాఠశాల విద్యార్థినులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. 74 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా, 74 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీ నివాసరావు తెలిపారు. వీరిలో 19 మంది విద్యార్థినులు ఏ గ్రేడ్ సాధించారని అన్నారు. ఈ సందర్భంగా ఉతీర్ణు లైన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపా ధ్యాయినులు మాడిశెట్టి సుధ, ఎస్. సుమిత, కె.సునీత, ఎస్కే షర్మిల, కె.శ్రీలత, ఎం శైలజలు అభినందించారు.

పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

ఐనవోలు: పదోతరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభను చాటారు. మొత్తం 13 ప్రభుత్వ పాఠశాలల నుంచి 338 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 327 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. ఆరు పాఠశాలలు కేజీబీవీలో బాలికలు 45 , జ్యోతిరావుపూలే బాలురు 70, ఒంటిమామిడిపల్లి 37, వెంకటాపూరం 29, సింగారం 6, రెడ్డిపాలెం సెంట్ ఆన్స్ ఎడెడ్‌లో ఒకరు చొప్పున పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణులైయ్యారు.

ప్రభుత్వానికి ఎంజీఎం ఏడీ సరెండర్

ఉత్తర్వులు జారీ చేసిన ఎంజీఎం సూపరింటెండెంట్

వరంగల్ మెడికల్, ఏప్రిల్ 30: ఎంజీఎం ఆస్పత్రి పరిపాలన అధికారి (అసిస్టెంట్ డైరెక్టర్) లక్ష్మీరాజ్యం విధులపట్ల నిర్లక్ష్యం వహించడంతో ప్రభుత్వానికి సరెండర్ చేశారు. ఈ మేరకు ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. లక్ష్మీరాజ్యం 13 యేళ్లుగా ఎంజీఎంలో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కొత్తగా నియమితులైన స్టాఫ్‌నర్సులకు ఎంప్లాయ్ ఐడీ, తదితర పత్రాలు సకాలంలో జారీచేయకపోవడంతో జీతాలు నిలిచిపోయాయి. ఇందుకు ఏడీని బాధ్యులుచేస్తూ ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు సమాచారం. ఎంజీఎంలోని పారామెడికల్ ఉద్యోగుల సర్వీస్ పుస్తకాలు కూడా సకాలంలో అప్డేట్ చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. పలువురు మినిస్ట్రీయల్ సిబ్బంది అంతర్గత బదిలీల విషయాన్ని కూడా లీక్ చేసి సెక్షన్లు మారకుండా ఉద్యోగులకు సహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఏడీని సరెండర్ చేసినట్లు తెలుస్తోంది.

జిల్లాతో అనుబంధం విడదీయరానిది

జిల్లా జడ్జి కృష్ణమూర్తి

వరంగల్ లీగల్, ఏప్రిల్ 30: వరంగల్, హనుమకొండ జిల్లాలతో జడ్జిగా తన అనుబంధం విడదీయరాయదని హనుమకొండ జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి ఎం.కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా రెండు జిల్లాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి మాట్లాడుతూ.. జూనియర్ సివిల్ జడ్జిగా వరంగల్‌తో మొదలైన తన ప్రస్థానం జిల్లా జడ్జిగా వరంగల్, హనుమకొండ జిల్లాల్లో పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎం.రమేశ్‌బాబు, టి.జీవన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు రమేశ్, ముదసర్ అహ్మద్, బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్, దుస్సా జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టం లేని వివాహం చేస్తున్నారని యువతి ఆత్మహత్య

పోలీసులకు సమాచారం తెలియడంతో యువతి మృతదేహానికి పోస్టుమార్టం

వేలేరు(ధర్మసాగర్) ఏప్రిల్ 30: ఓ యువతికి పెళ్లి ఇష్టం లేకపోవడంతో ఆత్మహత్య చేసుకుంది. దీంతో కుటుంబ సభ్యులు గుట్టుచప్పుడు కాకుండా మృతదేహానికి దహన సంస్కారాలు చేశారు. ఈ విషయం పోలీసులకు ఆలస్యంగా తెలవడంతో సుమోటాగా కేసు నమోదు చేశారు. ఈ సంఘటన వేలేరు మండలం పీచర గ్రామపంచాయతీ శివారు వావిల కుంట తండాలో చోటు చేసుకుంది. ఎస్సై హరిత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామపంచాయతీ శివారు వావిలకుంట తండాకు చెందిన బానోతు నారాయణ -బుజ్జి దంపతులు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. వీరి కూతురు శిరీష(20) హనుమకొండలోని ఓ కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. తల్లిదండ్రులు శిరీషకు వివాహం చేసేందుకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు, అయితే శిరీషకు వివాహం చేసుకోవడం ఇష్టం లేదు. దీంతో మనస్తాపం చెందిన శిరీష.. ఈ నెల 25న రాత్రి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో కుటుంబసభ్యులు ఆమెను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలిస్తుండగా 26న తెల్లవారుజామున మృతి చెందింది. గుట్టుచప్పుడు కాకుండా కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించారు. పోలీసులకు యువతి మృతి చెందిన విషయం ఆలస్యంగా తెలిసింది. దీంతో ఎస్సై హరిత సుమోటాగా మంగళవారం కేసు నమోదు చేశారు. కాజీపేట ఏసీపీ తిరుమల్, సీఐ మహేందర్, తహసీల్దార్ కోమి సమక్షంలో పూడ్చిన యువతి మృతదేహాన్ని వెలికితీసి డాక్టర్ ఖాజామైనోద్దీన్ పోస్టుమార్టం నిర్వహించారు. విషయం బహిర్గతం కావడంతో తండాతో పాటు చుట్టుపక్క గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వావిలాలకుంట తండాకు విచ్చేశారు.





ఆత్మహత్యకు పాల్పడ్డ యువతి శిరీష (ఫైల్), వేలేరు మండలం పీచర శివారు వావిలకుంట తండాలో పోస్టుమార్టం వద్ద ఏసీపీ తిరుమల్

260 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

వరంగల్ క్రైం, ఏప్రిల్ 30: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో 260 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పీడీఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో మంగళవారం నల్లబెల్లిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా బియ్యం తరలిస్తున్న లారీని పట్టుకున్నారు. ములుగు గణపురంనకు చెందిన పొన్నం ఏసు, ఎం.డి.వికిన్‌లు మండలం పరిసర గ్రామాల్లో పీడీఎస్ రైస్ సేకరించి లారీలో తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్ ధ్రువీకరించారు.

అక్రమ మద్యం స్వాధీనం

అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ సీఐ జి.దుర్గాభవాని తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం కేయూ జంక్షన్ వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు 23లీటర్ల లిక్కర్ కలిగి ఉండటం గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి లిక్కర్‌తో పాటు రెండు వాహనాలు అదుపులోకి తీసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

నగదును పట్టుకున్న పోలీసులు

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా హంటర్‌రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద సుబేదారి సీఐ సత్యనారాయణరెడ్డి, సీఆర్‌పీఎఫ్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఎలాంటి ఆధారాలు లేని రూ.6లక్షల 50వేల నగదును పట్టుకున్నారు. మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో సతీష్‌రెడ్డి అనే కాంట్రాక్టర్ ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తీసుకెళుతుండడంతో సీజ్‌చేసి ఎన్నికల అధికారికి అప్పగించారు. ఈ విషయాన్ని సీఐ సత్యనారాయణరెడ్డి ధ్రువీకరించారు.

మత్స్యకారుల సంక్షేమానికి సర్కారు పెద్ద పీట

వడ్డెపల్లి, ఏప్రిల్ 30: మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఫిషరీస్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ పిట్టల రాజు అన్నారు. మంగళవారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలో నిర్వహించిన కాంగ్రెస్ మత్స్యకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఉచితంగా చేప పిల్లల పంపిణీతో పాటు చేపలను పట్టుకునేందుకు వలలు, బుట్టలు, మోపెడ్‌లను అందిస్తున్నదని అన్నారు. మత్స్యకారులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో చేపల మార్కెట్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను కాంగ్రెస్ శ్రేణులు అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. అనంతరం 58వ డివిజన్ ఫిషరీస్ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 58వ డివిజన్ అధ్యక్షుడిగా మండల సమ్మయ్య, 60వ డివిజన్ అధ్యక్షుడిగా బుస్స నవీన్ ఎన్నికయ్యారు. సమావేశంలో చిద్దం రాజేష్, మట్టెపల్లి హరికృష్ణ, సంతోష్, ఎం. మధు, మట్టెపల్లి కమల్‌కుమార్, బొల్లి నాగరాజు, మట్టెపల్లి ప్రణయ్, సాదినేని పవన్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ లోక్‌సభ ఏఐసీసీ పరిశీలకుడిగా రవీంద్ర దళ్వీ



హనుమకొండ సిటీ, ఏప్రిల్ 30: వరంగల్ లోక్‌సభ ఎన్నిక ఏఐసీసీ ప్రత్యేక పరిశీలకుడిగా రవీంద్ర దళ్వీ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాత్రి ఎంపీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగు నెలల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వరంగల్ ఉమ్మడి జిల్లాలో పరిశీలకుడిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ అనుభవంతో తిరిగి ఆయనను లోకసభ ఎన్నిక పరిశీలకుడి బాధ్యతలను ఏఐసీసీ అప్పగించింది.

పేద పిల్లలకు ఉచిత శిక్షణ తరగతులు

సుబేదారి, ఏప్రిల్ 30 : హనుమకొండ నక్కలగుట్టలోని వివేకానంద పాఠశాలలో మే 1నుంచి 31 వరకు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు తమ సంస్థ ఆధ్వర్యంలో పేద పిల్లలకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఎంఈపీఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. మంగళవారం హనుమకొండలోని ఎంఈపీఏ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి కింది స్థాయి పిల్లలకు అబాకస్ - గణితం, ఆంగ్ల పఠనంతోపాటు వ్యక్తిత్వ వికాసం తరగతులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాల కోసం సెల్ నంబర్ :99511 93673లో సంప్రదించాలని దేవేందర్ ముదిరాజ్ కోరారు. సమావేశంలో శ్రీనివాస్, దాసరి సంతోష్, నీలం పృథ్వీ, పెండ్యాల సురేష్, ఈర్ల రాకేష్, దర్మదేవ్, సత్యనారాయణ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 30: ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తోందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఓటరు అవగాహనపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. హనుమకొండలో 100శాతం ఓటింగ్ నమోదయ్యే విధంగా కృషి చేయాలన్నారు. వేసవికాలం దృష్ట్యా ప్రతీ పోలింగ్ కేంద్రంలో తాగునీరు, నీడ ఉండే విధంగా షామియానాలు, ఇతర మౌలిక వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడియాల శ్రీనివాస్‌రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ, బండ కాళిదాసు, కందుకూరి విజయరామారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

వరంగల్ మెడికల్: ఓటు వేయడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఓటు హక్కు కలిగిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సరళాదేవి అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.మదన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యాకూబ్‌పాషా, ఆర్ఎంవో డాక్టర్ సారంగం, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాశ్రీ, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డాక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, సుశీల, చంద్రశేఖర్, మాధవరెడ్డి, రామేశ్వరి, జీఎంహెచ్ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ మెడికల్ కాలేజీలో..

కాకతీయ మెడికల్ కాలేజీ ఆవరణలోని కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సమావేశ మందిరంలో మంగళవారం స్వీప్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యాకూబ్‌పాషా మాట్లాడుతూ.. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఓటింగ్ శాతం చాలా తక్కువగా నమోదు అవుతున్నదని, మేధావులు, ఉద్యోగులు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఉమాశ్రీ, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ సుశీల, అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.సునీత, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడియం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

వేలేరు(ధర్మసాగర్) ఏప్రిల్ 30: వేలేరు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యక్తలు మాజీ సర్పంచ్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదల సంక్షేమం, అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కడియం కావ్య గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుల్లా కష్టపడి పని చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో భైరి శ్రీనివాస్, వెంకటస్వామి, సీత రాజయ్య, వెంకటయ్య, పోచయ్య, నరేష్, దేవేందర్‌రెడ్డి, కె.శ్రీనివాస్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

వరంగల్-1 డిపోలో డీజిల్ చోరీ

హనుమకొండ టౌన్, ఏప్రిల్30: వరంగల్-1 డిపోలో మంగళవారం డీజిల్ చోరీ జరిగింది. హనుమకొండ పోలీసులు కథనం ప్రకారం... వరంగల్ -1 డిపోలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.మహేందర్ అనే వ్యక్తి డీజిల్ దొంగలించి బ్యాగ్‌లో దాచుకున్నాడు. విధుల్లో ఉన్న ఆర్టీసీ కానిస్టేబుల్ గమనించి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లాడు. కాగా, సదరు ఉద్యోగిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ మోహన్‌రావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

హనుమకొండ టౌన్, ఏప్రిల్30: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు హనుమకొండ పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. సరస్వతీనగర్‌కు చెందిన ఓర్సు తిమ్మయ్య ఏప్రిల్ 29న కిరాణం షాపునకు వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కాగా, స్థానికులు 108 ద్వారా ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మరణించాడు. మృతుడి అల్లుడు సమ్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

దేశంలోనే కాజీపేట డీజిల్ షెడ్ రోల్ మోడల్

కాజీపేట, ఏప్రిల్ 30 : ఇండియన్ రైల్వేలో కాజీపేట డీజిల్‌షెడ్ ఓ రోల్‌మోడల్‌గా ప్రాచుర్యం పొందిందని, షెడ్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేసి మరిన్ని అవార్డులు వచ్చేలా తోడ్పాటు అందించాలని సీనియర్ డీఎంఈ స్వరాజ్ కుమార్ అన్నారు. కాజీపేట డీజిల్‌షెడ్‌లో మంగళవారం 51వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డీఎంఈ స్వరాజ్‌కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. కాజీపేటలో ఏప్రిల్ 21, 1973 సంవత్సరంలో ప్రారంభమైన ఈ షెడ్‌లో ప్రస్తుతం 140 ఎలక్ట్రిక్, డీజిల్‌లోకోలకు మరమ్మత్తులుచేస్తూ, దేశంలోనే బెస్ట్ మెయింటనెన్స్ అవార్డు దక్కించుకుందన్నారు. అనంతరం రైల్వే కార్మికుల పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత రైల్వే కార్మికులకు సీనియర్ డీఎంఈ స్వరాజ్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

సమస్యాత్మక కేంద్రాల్లో ఓటింగ్ శాతం పెంచాలి

ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్‌చంద్



కటాక్షాపూర్ చెక్‌పోస్టును పరిశీలిస్తున్న రణవీర్‌చంద్

ఆత్మకూరు, ఏప్రిల్ 30 : లోక్‌సభ ఎన్నికల్లో మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుని, ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్‌చంద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు అక్కంపేట గ్రామాల పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో నారాయణ, ఏసీపీ కిషోర్‌కుమార్, సీఐ క్రాంతికుమార్, ఆర్ఐ రవీందర్ రావులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పించాలని, ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. అలాగే కటాక్షాపూర్ చెక్‌పోస్టును సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం తనిఖీలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి

ఆత్మకూరు, ఏప్రిల్ 30: దేశంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకపోయినా కేంద్రం నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ లేకుండా పోయిందని, కర్ణాటకలో కార్పొరేటర్ కూతురుని హత్య చేసినా అక్కడి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దేశ రక్షణ, ప్రగతి కోసం ప్రధానిగా నరేంద్ర మోదీ ఉండాలని అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్‌లో చేరికలు

దామెర, ఏప్రిల్ 30 : మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంగళవారం హనుమకొండలోని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఊరుగొండలోని పలువురు బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాగా, బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో ముప్పు రామస్వామి, మల్లాడి కృష్ణారెడ్డి, పెంద్యాల మధుకర్‌రెడ్డి, లక్కిడి చెన్నారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, దామసాని ప్రవీణ్ రెడ్డి, నంద్యాల గోపాల్‌రెడ్డి, చెల్పూరి ఐలేశం, అశోక్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, బీరం సుధాకర్‌రెడ్డి, మల్లాడి రాజిరెడ్డి, జక్కుల రవీందర్, జన్ను మల్లయ్య, నల్ల సుధాకర్, పోలెపాక భిక్షపతి, కూనాటి రామకృష్ణారెడ్డి, కుమార్‌లు పాల్గొన్నారు.

సొంత గూటికి పలువురు బీఆర్ఎస్ నాయకులు



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నడికూడ, (పరకాల) ఏప్రిల్ 30 : పరకాల మునిసిపాలిటీ పరిధిలోని 14వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బండి వెంకటేష్, గందె అనితలు కాంగ్రెస్ పార్టీని వీడి హనుమకొండలోని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే చల్లా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొందరి మాయ మాటలు నమ్మి కాంగ్రెస్‌లోకి చేరా మని, బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. అలాగే పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు పెండేల మహేందర్ ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.

కార్యకర్తలతో చల్లా ధర్మారెడ్డి సమావేశం

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం పరకాల మండలంలోని వెల్లంపల్లి, మల్లక్కపేట గ్రామాలలో ముఖ్య కార్యకర్తలతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

రేపటి లోపు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజును మే 2లోపు చెల్లించాలని డీఐఈవో ఎ. గోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సప్లిమెంటరీ, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాయాలనుకునే విద్యార్థులందరూ మే 2లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థులకు తెలియజేయాలని పేర్కొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి సర్కారు పెద్ద పీట

వడ్డెపల్లి, ఏప్రిల్ 30: మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఫిషరీస్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ పిట్టల రాజు అన్నారు. మంగళవారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలో నిర్వహించిన కాంగ్రెస్ మత్స్యకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఉచితంగా చేప పిల్లల పంపిణీతో పాటు చేపలను పట్టుకునేందుకు వలలు, బుట్టలు, మోపెడ్‌లను అందిస్తున్నదని అన్నారు. మత్స్యకారులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో చేపల మార్కెట్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను కాంగ్రెస్ శ్రేణులు అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. అనంతరం 58వ డివిజన్ ఫిషరీస్ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 58వ డివిజన్ అధ్యక్షుడిగా మండల సమ్మయ్య, 60వ డివిజన్ అధ్యక్షుడిగా బుస్స నవీన్ ఎన్నికయ్యారు. సమావేశంలో చిద్దం రాజేష్, మట్టెపల్లి హరికృష్ణ, సంతోష్, ఎం. మధు, మట్టెపల్లి కమల్‌కుమార్, బొల్లి నాగరాజు, మట్టెపల్లి ప్రణయ్, సాదినేని పవన్ తదితరులు పాల్గొన్నారు.

పేద పిల్లలకు ఉచిత శిక్షణ తరగతులు

సుబేదారి, ఏప్రిల్ 30 : హనుమకొండ నక్కలగుట్టలోని వివేకానంద పాఠశాలలో మే 1నుంచి 31 వరకు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు తమ సంస్థ ఆధ్వర్యంలో పేద పిల్లలకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఎంఈపీఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. మంగళవారం హనుమకొండలోని ఎంఈపీఏ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి కింది స్థాయి పిల్లలకు అబాకస్ - గణితం, ఆంగ్ల పఠనంతో పాటు వ్యక్తిత్వ వికాసం తరగతులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాల కోసం సెల్ నంబర్ :99511 93673లో సంప్రదించాలని దేవేందర్ ముదిరాజ్ కోరారు. సమావేశంలో శ్రీనివాస్, దాసరి సంతోష్, నీలం పృథ్వీ, పెంద్యాల సురేష్, ఈర్ల రాకేష్, ధర్మదేవ్, సత్యనారాయణ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తుంది

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



ముల్కనూర్‌లో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, ఏప్రిల్ 30 : బీజేపీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రిజర్వేషన్లను ఎత్తేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం భీమదేవరపల్లి మండలం క్రాస్ రోడ్ నుంచి ముల్కనూర్ వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం జరిగిన కాంగ్రెస్ ప్రచార సభలో కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యం ప్రస్తుతం ప్రమాదంలో ఉందన్నారు. రిజర్వేషన్లు తీసేసి ఆదానీ, అంబానీలకే మోదీ అధికారం అప్పగిస్తారన్నారు. కాంగ్రెస్ వస్తే అర్బన్ నక్సలిజం వస్తుందని మోదీ అంటున్నారని, ప్రధాని మోదీ దిక్కుమాలిన మాటలు మాట్లాడుతున్నారన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి అరెస్టు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వానికి దమ్ముంటే అరెస్టు చేసి చూపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. బీజేపీ ఐటీ సెల్ అమిత్ మాల్యా వందల ఫేక్ పోస్టులు పెడితే ఫిర్యాదు చేస్తే ఒక్కసారైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. దేశంలోని ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో బీజేపీ గ్రాఫ్ రోజు రోజుకు పడిపోతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్థాయిని మరిచి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ అసలు పోటీలోనే లేరన్నారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ మతం పేరుతో పిల్లలను రెచ్చగొడుతున్నారన్నారు. గుడిలో దేవుడు ఉండాలి... గుండెల్లో భక్తి ఉండాలన్నారు. రాముడి ఫోటో పెట్టుకొని బీజేపీ నాయకులు ఓట్లు అడుగుతున్నారన్నారు. కల్యాణం అయిన తర్వాత దేవుడి అక్షింతలు వస్తాయి. కానీ శ్రీసీతారాముల కల్యాణం కాకముందే అక్షింతలు పంచుతూ ఓట్లు అడుగుతున్నారన్నారు. పదేళ్లలో రాని వడ్డీ లేని రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలు వడ్డీ లేని రుణాలు అందిస్తుందన్నారు. రాబోయే కాలంలో మహిళలు ఆర్థికం గా ఎదిగేలా కృషి చేస్తామన్నారు. ఆగస్టు 15లోపు రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తామన్నారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గంలో గౌరవెల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని, అలాగే దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతీ ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. క్వింటాల్‌కు రూ. 500 బోనస్ వచ్చే వానకాలం నుంచి రైతులకు అందిస్తామన్నారు. మహిళలకు రూ. 2500 మహాలక్ష్మి ద్వారా అందజేస్తామన్నారు. మీ ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యేను అయ్యాను... అలాగే మంత్రి కూడా అయ్యానన్నారు. మీ ఆశీర్వాదంతో వెలిచాల రాజేందర్‌రావును ఎంపీగా చేయాలన్నారు.

అనంతరం కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు మాట్లాడుతూ... ఆ కోదండ రాముడే బీజేపీ పార్టీని భూస్థాపితం చేస్తాడని అన్నారు. ముల్కనూర్‌లో జరిగే సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు, పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రామనామాన్ని ప్రజలందరి దరి చేరకుండా చేస్తున్న బీజేపీపై ఆ రాముడే ఆగ్రహంగా ఉన్నాడన్నారు. ఆ దేవుడు రాముడు అందరివాడన్నారు. ఆ రాముల వారిపై ఒట్టేసి చెబుతున్న కరీంనగర్‌లో భారీ మెజారిటీతో గెలుపొందుతానన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన వహించగా, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చిట్టంపల్లి అయిలయ్య, ప్రొఫెసర్ వీరన్ననాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మంజులారెడ్డి, మాజీ ఎంపీపీలు చంద్రశేఖర్‌గుప్తా, కొదూరి సరోజన, అశోక్‌ముఖర్జీ, నాయకులు కేతిరి లక్ష్మారెడ్డి, ఊసకోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, కొల్పూరి రాజు, సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ గోపిశర్మ, గజ్జెల రమేష్, చిదురాల స్వరూప, షెఫ్రేక్‌తో పాటు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

బూటకపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

వరంగల్ జడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



గట్లకానిపర్తిలో మాట్లాడుతున్న గండ్ర జ్యోతి

శాయంపేట, ఏప్రిల్ 30: తెలంగాణ రాష్ట్ర ఖజానాపై అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చారని వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి విమర్శించారు. మండలంలోని తహరాపూర్, గట్లకానిపర్తితోపాటు పలు గ్రామాలలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని ఉపాధిహామీ పనుల వద్ద మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ఆదాయంపై అవగాహన లేకుండా సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని అన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ ప్రగతి భవన్‌లో లంకెబిందెలు లేవు అనే మాటలు మాట్లాడుతు న్నార న్నారు. రాష్ట్ర ఆడపడుచులు కల్యాణ లక్ష్మీ లక్షతో పాటు తులం బంగారం ఇస్తాం అంటే నమ్మారని, కానీ ప్రభుత్వం ఆ ఊసే తీయడం లేదని అన్నారు. ప్రభుత్వం ఏర్ప డిన నాలుగు నెలలలో ఎంతో మంది నిరుపేదల ఆడబిడ్డల పెళ్లి ల్లు జరిగాయని, వారికి కాంగ్రెస్ నాయకులు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. కేసీఆర్ హ యాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం జరిగిందని, లోక్‌సభ ఎన్నికలలో బీఆర్ ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి అరూరిని గెలిపించాలి



ఇంటింటి ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జ సత్యనారాయణరావు

దామెర, ఏప్రిల్ 30 : దేశంలో నరేంద్ర మోదీ పాలన కోసం రాబోయే ఎన్నికల్లో వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రభారి గుజ్జ సత్యనారాయణరావు తెలిపారు. మంగళవారం హనుమ కొండ జిల్లా దామెర మండల కేంద్రంలో బూత్ అధ్యక్షులు కన్నె కొమురయ్య, సాంబరాజుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వరంగల్ లోక్స భ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం నిర్వహిం చిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జ సత్యనారాయణరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. అదే విధంగా దేశ ప్రధాని మోదీ పాలనలో ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి వేల్పుల సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్‌కుమార్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు బత్తుల సుమంత్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి ఎక్కలదేవి రమేష్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

వంగరలో ప్రచారం

భీమదేవరపల్లి : కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ గెలుపు కోసం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నరేంద్రమోదీ ఎమ్మార్పీఎస్ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని, అందుకు బీజేపీ పార్టీ గెలుపు కోసం ప్రచారం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో నాయకులు మాట్ల వెంకటస్వామి, బెజ్జంకి అనిల్, పర్నాందుల సురేష్, చందర్, సునీల్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ రైస్ పట్టివేత

వరంగల్ క్రైం, ఏప్రిల్ 30: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో 260 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పీడీఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో మంగళవారం నల్లబెల్లిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా బియ్యం తరలిస్తున్న లారీని పట్టుకున్నారు. ములుగు గణపురంనకు చెందిన పాస్తం ఏసు, ఎం.డి.వికిన్‌లు మండలం పరిసర గ్రామాల్లో పీడీఎస్ రైస్ సేకరించి లారీలో తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్ ధ్రువీకరించారు.

అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ సీఐ జి.దుర్గాభవాని తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం కేయూ జంక్షన్ వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు 23లీటర్ల లిక్కర్ కలిగి ఉండటం గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి లిక్కర్‌తో పాటు రెండు వాహనాలు అదుపులోకి తీసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



కాట్రపల్లిలో సీఎం సభకు తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

శాయంపేట, ఏప్రిల్ 30: మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మంగళవారం భారీగా తరలివెళ్లారు. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సభ మంగళవారం నిర్వహించారు. ఈ క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, నాయకులు పోలెపల్లి శ్రీనివాస్ రెడ్డి, మారపెల్లి బుజ్జన్న, దుబాసి క్రిష్ణమూర్తి, చిందం రవి, మారపెల్లి కట్టయ్య, వరదరాజు, జగన్, సతీష్, నర్సింరావు, మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు వెళ్లారు.

● దామెర : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరైన బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి వేలాదిగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తరలి వెళ్లారు. ఇందులో కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, సదిరం పోచయ్య, హింగె నాగేశ్వర్‌రావు, దురిశెట్టి భిక్షపతి, పోతుల రాజకొమురయ్య, ఎన్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డి, దుబాసి రాజేందర్, దామెర శంకర్, కిన్నెర కోటి, రాసమల్ల కిరణ్, ఎన్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సొప్పరి రాజేశ్, సదిరం లింగయ్య తదితరులు ఉన్నారు.

● ఆత్మకూరు : సీఎం రేవంత్ భారీ బహిరంగ సభకు మండలం నుంచి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ ఎంపీపీ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు గౌడ్, అర్షం వరుణ్ గాంధీ, ముద్దం కృష్ణం రాజు, సాంబయ్య, ఎన్కతాళ్ల రవీందర్, అంశాల్‌రెడ్డి, మాదాసి కుమారస్వామి, మాదాసి శ్రీధర్, ఎగితె లింగయ్య తదితరులు తరలివెళ్లారు.

టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం

శాయంపేట, ఏప్రిల్ 30: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు పదోతరగతిలో సత్తా చాటారు. మంగళవారం విడుదలైన ఫలితాలలో వందశాతం ఫలితాలతోపాటు గుణశేఖర్, నాగచైతన్య, సంజయ్ సాహిత్ అనే విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. అలాగే ఏడుగురు విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. గురుకుల ప్రిన్సిపాల్ మోతె రాజ్‌కుమార్‌తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

● భీమదేవరపల్లి, ఏప్రిల్ 30: భీమదేవరపల్లి మండలం వంగర ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ తెలిపారు. వంగర గురుకుల పాఠశాలలో 72మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 72మంది ఉత్తీర్ణులయ్యారు. ఆర్ వర్షిణి 9.7 జీపీఏ రాగ, తరుణిక, సింధు, ప్రసన్న, సోనాలిక, నందిని, శ్రీవల్లికి 9.5 జీపీఏ మార్కులు వచ్చాయి. అలాగే గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన గుడికందుల మేఘనసాయికి 9.8 జీపీఏ మార్కులు సాధించారు. మండలంలో మొత్తం ప్రభుత్వం పాఠశాలలో 379మంది పరీక్షలు రాయగా, 362మంది ఉత్తీర్ణులు అయినట్లు ఎంఈవో వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

● దామెర పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఇందులో భాగంగా దామెర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 24 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే మండలంలోని కోగిల్వాయి, ల్యాదెల్ల, ఊరుగొండ, పసరుగొండ, పులుకుర్తి, వెంకటాపూర్ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు వంత శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఒగ్లాపూర్‌లోని ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థి ఇటుకల సాకేత్ 10/10 జీపీఏ సాధించినట్లు పాఠ శాల హెచ్‌ఎం ఎస్.యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. అలాగే ఒగ్లాపూర్‌లోని ఎస్‌బీఐటీ ఆవరణలోని మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వై.శ్రీలత తెలిపారు.

● ఎల్కతుర్తి ఎల్కతుర్తి మండల పరిధిలోని వివిధ ప్రైవేటు, ప్రభుత్వపాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు 349 మందికి గాను 334 మంది పరీక్షలు రాయగా 95.7 శాతం ఉత్తీర్ణులైయ్యారు. మండల కేంద్రంలోని సోషల్ వేల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన మీనం ప్రవళిక 9.7 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మోడల్ స్కూల్‌కు చెందిన జి.లక్ష్మి ప్రసన్న 9.2 జీపీఏతో ద్వితీయ స్థానం దక్కించుకుంది. వీరిని పాఠశాల నిర్వాహకులు అభినందించారు.

శారద విద్యార్థుల విజయభేరి



విద్యార్థిని శీతల్‌ని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ

నడికూడ,(పరకాల) ఏప్రిల్ 30 : పరకాల పట్టణంలోని శారదా విద్యాలయం విద్యార్థులు ఎస్ఎ స్సీ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. పరకాల పట్టణంలోనే ప్రథమ స్థానంలో నిలిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. బి. శీతల్ అనే విద్యార్థి 10 జీపీఏ సాధించారు. 9.8 జీపీఏ ఐదుగురు 9.7 జీపీ ఏ 8 మంది, 9.5 జీపీఏ 10 మంది, 9.0 జీపీఏ 60 మందికి పైగా విద్యార్థులు సాధించారు. విద్యార్థులను శారద విద్యాలయ ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

'ఓటు హక్కు వినియోగించుకోవాలి'



అవగాహన కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 30: ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తోందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఓటరు అవగాహనపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. హనుమకొండలో 100శాతం ఓటింగ్ నమోదయ్యే విధంగా కృషి చేయాలన్నారు. వేసవికాలం దృష్ట్యా ప్రతీ పోలింగ్ కేంద్రంలో తాగునీరు, నీడ ఉండే విధంగా షామియానాలు, ఇతర మౌలిక వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడియాల శ్రీనివాస్‌రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ, బండ కాళిదాసు, విజయ రామారావు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మెడికల్: ఓటు వేయడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఓటు హక్కు కలిగిన వారు తప్పని సరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సరళాదేవి అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.మదన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ యాకూబ్‌పాషా, ఆర్ఎంవో డాక్టర్ సారంగం, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమాశ్రీ, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డాక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, సుశీల, చంద్రశేఖర్, మాధవరెడ్డి, రామేశ్వరి, జీఎంహెచ్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు'

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 30: దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్వీప్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రతీ ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. వయోజనులైన విద్యార్థులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు కుటుంబంలోని వారితో ఓట్లు వేయించాలన్నారు. కార్యక్రమం అనంతరం ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఐఈవో ఎ.గోపాల్, నోడల్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.